Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
రాయలసీమ జిల్లాలు
శనివారం | 22 జూన్ 2024 | పేజీలు 8

## నేడు పులివెందులకు రానున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గానికి వచ్చేందుకు రేపు ఉదయం ప్రత్యేక విమానంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప విమానాశ్రయానికి చేరుకోనున్నారు. ఆయన ఐదు రోజులపాటు పులివెందులలోనే గడపనున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ కి కేవలం 11 సీట్లు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పులివెందుల నియోజవర్గానికి రానున్నారు. ఆయన సీమ జిల్లాల వైసీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో అమలుకు సాధ్యంకాని హామీలను ఇచ్చి అధికారంలోకి రావడం మాట తప్పడం తనకు చేత కాదని వైసీపీ నాయకులు అధైర్య పడవద్దని తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చే ప్రయత్నం చేయనున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండ గొట్టేలా, ప్రజల్లోనే ఉండేందుకు ఆయన ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ప్రతిపక్ష హోదాలో ఏం చేయాలన్న దానిపై ముఖ్య నేతలతో ఐదు రోజులపాటు సమావేశాన్ని నిర్వహించి మళ్లీ ఓదార్పు యాత్రకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలుస్తోంది.







ఏపీ అసెంబ్లీలో పులివెందుల ఎమ్మెల్యే గా వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప మాధవి రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే సుధా ప్రమాణ స్వీకారం చేశారు .. కడప సూర్య వాస్తవం

## సంక్షేమ శాఖలు సమర్ధవంతంగా పనిచేయాలి

-జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్



**అన్నమయ్య సూర్య వాస్తవం:** జిల్లాలోని సంక్షేమ శాఖలు సమర్ధవంతంగా పనిచేయాలి. ఆయా సంక్షేమ శాఖల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించగలిగి సమర్ధవంతంగా అడుగులు వేస్తే సంక్షేమం సార్ధకమవుతుందని జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగ, మహిళ శిశు సంక్షేమం మరియు సంక్షేమ శాఖల కార్పొరేషన్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగ సంక్షేమ శాఖలలో ఏమేమి కార్యక్రమాలు అమలు చేస్తున్నారు, అందులో భౌతిక, ఆర్థిక లక్ష్యం, సాధించిన ప్రగతి, జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు ఎన్ని, వాటిలో గల విద్యార్థుల సంఖ్య, హాస్టల్లోని సౌకర్యాలు, మెనూ, స్కాలర్షిప్స్, స్టడీ సర్కిల్స్, కమ్యూనిటీ హాల్స్ అంశాలు, అలాగే మహిళా శిశు సంక్షేమ శాఖలో జిల్లాలో ఎన్ని ప్రాజెక్టులు, క్లస్టర్లు ఉన్నాయి, ఏయే పథకాలు అమలు చేస్తున్నారు, మహిళలు, పిల్లలకు అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు, వన్ స్టాప్ సెంటర్, దిశా, చైల్డ్ ప్రొటెక్షన్, ఆర్ఫన్ హోమ్స్, వికలాంగ శాఖ ద్వారా అమలుపరుస్తున్న పథకాలు, కార్పొరేషన్ల ద్వారా అమలు చేస్తున్న పథకాలు తదితరాలలో ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగ, మహిళా శిశు సంక్షేమం శాఖల పరిధిలో ఎవరైతే ఉన్నారో వారికి సంబంధించిన అవసరాలు, ఎలాంటి సదుపాయాలు అవసరమో జిల్లా అధికారులకు తప్పనిసరిగా తెలిసి ఉండాలి. పిల్లలు కానీ మహిళలు కానీ మిగతా 2లో

## కెవిపికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు

**అనంతపురం సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆత్మబంధువు,మాజీ రాజ్యసభ సభ్యులు, కెవిపి రామచంద్ర రావు కు పత్రికా ప్రకటన ద్వారా మైనార్టీ నాయకులు ఎన్. అరిఫ్ అలీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కెవిపి రామచందర్రావు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఆరిఫ్ అలీ ఆకాంక్షించారు.



## పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

-ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీలు



**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** అనంతపురం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. స్థానిక ఆయూష్ విభాగం, జిల్లా పోలీసు శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ , జిల్లా ఎస్పీ గౌతమిసాలి పాల్గొన్నారు. చిన్ముద్ర, జ్ఞానముద్ర, నమస్కార ముద్ర, ప్రార్థనలతో ప్రారంభించి పలు యోగాసనాలను సామూహికంగా నిర్వహించారు. ఈకార్య క్రమంలో జడ్పీ ఛైర్మన్ గిరిజమ్మ, జడ్పీ సి.ఇ.ఓ మైఖోమ్ నిదియ దేవి, నగర పాలక సంస్థ కమీషనర్ మేఘ స్వరూప్ అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి, అనంతపురం ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డీఎస్పీ టి.వి.వి ప్రతాప్, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, ఆయుష్ విభాగం డాక్టర్ తిరుపతి నాయుడు, బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం స్థానిక శాఖ నిర్వాహకులు, పలువురు సి.ఐ.లు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
శనివారం
22 జూన్ 2024

## లడ్డు తయారీ పోటు కార్మికులకు ఆదేశాలు

**తిరుమల సూర్య వాస్తవం:**నాణ్యమైన నెయ్యితో శ్రీవారి లడ్డు ప్రసాదాల శాంపిల్స్ తయారు చేయండి: పోటు కార్మికులతో టీటీడీ ఈవోనాణ్యమైన నెయ్యి, శెనగపిండి, యాలకులు ఉపయోగించి మరింత రుచికరంగా లడ్డూల శాంపిల్స్ తయారు చేసి నాణ్యతను పరిశీలించాలని టీటీడీ ఈవో శ్రీ జె శ్యామలరావు పోటు కార్మికులను ఆదేశించారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి గృహంలో శుక్రవారం లడ్డూ తయారీపై జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ నరసింహకిషోర్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. లడ్డూ తయారీలో ఉన్న సమస్యలు, నాణ్యతా లోపం పై వస్తున్న విమర్శలకు గల కారణాలను ఈవో పోటు కార్మికులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోటు కార్మికులు లడ్డూల తయారీలో వినియోగిస్తున్న శెనగపిండి, నెయ్యి, యాలకుల నాణ్యతను పెంపొందించాలని అభిప్రాయ పడ్డారు.అంతే కాకుండా పని భారం పెరిగిపోవడంతో అదనపు సిబ్బందిని తదనుగుణంగా నియమించాలని వారు ఈఓకు విన్నవించారు. అన్ని ముడి సరుకులను టెండర్ల ద్వారా సేకరిస్తున్నామని, తక్కువ ధరకు తెలిపిన వారి వద్దనుండి కొనుగోలు చేస్తామని సంబంధిత అధికారులు ఈఓకు వివరించారు.అధికారులు, పోటు కార్మికుల సలహాలు, సూచనలు విన్న తరువాత, ఈవో మాట్లాడుతూ అత్యంత నాణ్యమైన నెయ్యి మరియు ఇతర పదార్థాలను ఉపయోగించి రుచికరమైన లడ్డూల నమూనాలను (శాంపిల్స్)తయారు చేసి రుచి, నాణ్యతను పరిశీలించాలని కోరారు.ఈ సమావేశంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఏఈవో (పోటు) శ్రీ శ్రీనివాసులు, విశ్రాంత ఏఈవోలు శ్రీ శ్రీనివాసన్, శ్రీ వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## వేలాది మందితో దేశభక్తి ర్యాలీ



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా శుక్రవారం జమ్మూకాశ్మీర్ లోని అనంతనాగ్‌లో ఓం మండలి శివశక్తి అవతార్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో వేలాది మందితో దేశభక్తి ర్యాలీ నిర్వహించి మార్తాండ సూర్య దేవాలయంలో జరిగిన సామూహిక ఓంకార ఉచ్చరణ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సంస్థ అధ్యక్షురాలు దేవకీ మాతాశ్రీ పాల్గొని ఆరోగ్య భారత్ నిర్మానానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. జమ్ము కాశ్మీర్ లో జరిగిన యోగా ఉత్సవం స్పూర్తితో ప్రతి రోజు ప్రజలు ఓంకార ఉచ్చారణ చేసి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం



**పూతలపట్టు( సూర్య,వాస్తవం):** పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యేగా డాక్టర్ కలికిరి మురలీమోహన్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరికి అభివాదం చేశారు. శాసనసభలో అందరికీ అభివాదం చేశారు.

## బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరిని కలిసిన వాకచర్ల



**రైల్వే కోడూరు, సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరుని శుక్రవారం రైల్వే కోడూరు బిజెపి సీనియర్ నాయకులు వాకచర్ల సుబ్బారావు కలిసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి ఎం పి గా గెలిచిన సందర్భంగా ఆమెను అభినందించడానికి వచ్చినట్లు వారు తెలిపారు. అదే విధంగా పార్టీ కార్యాలయంలో పలువురు బిజెపి సీనియర్ నాయకులను కలిసి నట్లు సుబ్బారావు తెలిపారు.

## కొవ్వూరు బాలచంద్రా రెడ్డి మృతికి సంతాపం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ప్రముఖ బిజెపి నాయకుడు కొవ్వూరు బాలచంద్రారెడ్డి మరణం ప్రొద్దుటూరుకు ఎంతో తీరని లోటని కడప జిల్లా ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం సంతాపం తెలియజేశారు. బాలచంద్రా రెడ్డి గతంలో ప్రొద్దుటూరు ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు చేశారని ఆయన కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

## ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**వీరబల్లి సూర్య వాస్తవం:** సనిపాయ రేంజ్ ఆఫీసర్ చంద్ర శేఖర్ రెడ్డి ముందస్తు సమాచారం మేరకు సానిపాయ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సానిపాయ రేంజ్ సానిపాయ సెక్షన్ పరిధిలో కాల్వు బండలు దగ్గర అక్రమంగా ఎర్రచందనం దుంగలను రవాణాకు సిద్దం చేస్తుండగా హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని 97 కేజీలు గల 6 ఎర్ర చందనం దుంగలను అలాగే తమిళ నాడు రాష్ట్రం తిరువన్నామలై జిల్లాకు చెందిన ప్రశాంత్, సీలంబరసన్, శక్తివేల్ అనే ముగ్గురు ముద్దాయిలతో పాటు యమహా యాప్జడ్ఎస్ మోటార్ సైకిల్‌ను సీజ్‌చేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. వీరంతా తిరువన్నమలై జిల్లాకు చెందినవారుగా సానిపాయ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రమేష్ బాబు తెలిపారు ఈ కుంబింగ్‌లో సనిపాయ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రమేష్ బాబు, బి. లీలశ్రీహరి, అనిల్ కుమార్, సునీర్ బాష, బి. లక్ష్మి ప్రసన్న, అంజనా స్వాతి, బేస్ క్యాంప్, స్ట్రైకింగ్ ఫోర్స్ పాల్గొన్నారు.



## ప్రభుత్వం మారినా కూడా సచివాలయాల భవనాలపై తొలగించని మాజీ సీఎం ఫోటోలు






**ఖాజీపేట సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన ఖాజీపేటలో అధికారుల తీరు ఏమాత్రం మారడం లేదు ప్రభుత్వం మారిన వారి వ్యవహారిక తీరును మార్చుకోవడం లేదు గత ప్రభుత్వం హయాంలో పనిచేసిన విధంగానే అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై మండలంలోని పలువురు ప్రజలు పెదవి విరుస్తున్నారు ఖాజీపేట మండలం పుల్లూరు సచివాలయ కార్యాలయంలో ఇంకా గత ప్రభుత్వ వాసనలే ఉన్నాయని పలువురు ప్రజలు వాపోతున్నారు పుల్లూరు సచివాలయ భవనం పైన ఇంకా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బొమ్మనె దర్శనమిస్తుందని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కూడ ఇంకా గత ప్రభుత్వం గుర్తులే దర్శనమిస్తున్నాయని పలువురు మండిపడుతున్నారు కావున ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి ప్రభుత్వ కార్యాలయాల లో మాజీ ముఖ్యమంత్రి కి సంబంధించినటువంటి ఫోటోలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండలంలోని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## సంక్షేమ శాఖలు సమర్థవంతంగా పనిచేయాలి




**(మొదటి పేజీ తరువాయి)**సంక్షేమ శాఖల లక్షిత వర్గాల అవసరాలను గుర్తించాలి. ఏవైతే ప్రభుత్వ పథకాలు ఉన్నాయో వాటిని మరింత మెరుగ్గా పారదర్శకంగా ప్రజలకు అందజేయాలి. సహజంగా ప్రజల జీవితాన్ని మెరుగుపరచడానికే మనమందరం ప్రయత్నిస్తున్నాం. వారి అవసరాలు గుర్తించి ఆ దిశగా సమర్థవంతంగా అడుగులు వేస్తే సంక్షేమం సార్థకం అవుతుంది. ఎవరెవరికి ఎలాంటి అవసరాలు ఉన్నాయో గుర్తించడానికి వివిధ మార్గాలలో మూలాలను గుర్తించాలి. జిల్లాలో ఎక్కడ ఏం జరుగుతోంది, ఎక్కడ వలసలు ఎక్కువగా ఉన్నాయి, మహిళల సమస్యలు ఏమిటి, రాయచోటి రాజంపేట మదనపల్లి డివిజన్ ప్రాంతాలలో ఎలాంటి సమస్యలు ఉన్నాయి, ఏ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు ఎక్కడ ఎక్కువగా ఉన్నాయి, ఎక్కడ ఏ ప్రాంతంలో ఎక్కువ పని చేస్తున్నవారు ఉంటారు, ఆ ప్రాంతంలో వారి అవసరాలు ఏమిటి సమస్య ఏంటి అన్నవి గుర్తించగలగాలి. ఉదాహరణకు ఎక్కడైనా ఒకచోట కమ్యూనిటీ హాల్ అవసరం ఉంటే నిబంధనల మేరకు ప్రభుత్వ పరంగా చేయలేకపోతే సామాజిక బాధ్యత కింద చేయవచ్చు. ఇందుకు ముందుగా అవసరాలను గుర్తిస్తే వాటికి తగినట్టుగా ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు ఏమేం ఉన్నాయి, ఏ విధంగా వీటిని సమన్వయం చేసి ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించవచ్చునని ఆలోచన చేయాలన్నారు. మూస ధోరణిలో కాకుండా ఆచరణాత్మక దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలలో ఎవరైనా జీవనోపాధి గురించి చూస్తుంటే ప్రభుత్వమే అని కాకుండా దాతలు లేదా ఇతరత్రా కూడా ముందుకు వచ్చిన వారిని సమన్వయం చేసుకొని ఒక యూనిట్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించినప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయి. అలాగే ఎక్కడైనా హాస్టల్లో కనీస సౌకర్యాలు లేనప్పుడు అందుబాటులో ఉన్న నిధులను ఉపయోగించి చేయాలి. లేదా స్థానికంగా ఎవరైనా దాతలను ప్రోత్సహించి వసతులు కల్పించవచ్చు. ఇక్కడ ప్రభుత్వం చేసిందా ప్రభుత్వేతర సంస్థలు, వ్యక్తులు చేశారా అన్నదానికంటే ప్రజలకు అవసరమైన వాటిని చేయగలిగామా లేదా అన్నది ముఖ్యం. చెయ్యడానికి ఏం లేదు కదా ఎందుకు తెలుసుకోవాలని అభిప్రాయం ఉండరాదనీ మూస ధోరణి ఆలోచనలను మార్చుకొని అవసరమైన వారికి సహాయం అందించగలిగేలా చర్యలు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బేటి బచావో - బేటి పడావో" ప్రచార పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖల ఇన్చార్జి అధికారి వెంకటసుబ్బయ్య, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు సందప్ప, మస్తాన్, ఐసిడిఎస్ అధికారిని శశికళ, సిపిఓ కృష్ణా నాయక్, ఇండస్ట్రీస్ జిఎం సూరిబాబు, ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలతో సమావేశమైన ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోషన్న



**పోరుమామిళ్ల సూర్య వాస్తవం:** పోరుమామిళ్లలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బద్వేల్ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోషన్న తెలుగు దేశం,బిజెపి, జనసేన నాయకులతో కార్యకర్తలతో సమావేశమ య్యారు. ఎన్నికలలో పార్టీ కోసం కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమా లన్నిటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని కోరారు. నియోజక వర్గ సమస్యలు అన్నిటిని కూడా పరిష్క రించే దానికోసం అయన ఎప్పుడు ముందుగా ఉంటానని నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. టిడిపి మండల అధ్యక్షులు నగిరి భైరప్రసాద్, ఇమామ్ హుస్సేన్, కల్వకురి రమణ,మస్తాన్, ఎమ్ఈఎఫ్ నాయకులు ఎంబడి ఈశ్వర్ పాల్గొన్నారు.

Truth of News
సూర్య
http://www.suryavastavam.in
వాస్తవం


## దేవాలయంలో భారీ చోరీ



గుంతకల్లు, సూర్య న్యూస్: అనంతపురం జిల్లాలోని సుప్రసిద్ధ దేవాలయాలు పేరుగాంచిన దేవాలయం ఉన్నది విలే గాని ఇతర జిల్లాల నుండి అనంతపురం జిల్లాలో భక్తి భావం ఎక్కువ ఉందని ఉద్దేశంతోనే భక్తాదులు వేళల్లో దాన ధర్మాలు చేస్తున్నారు ఇచ్చిన సొమ్ముని కొంతమంది ఆలయ కమిటీలు నిర్వాకం వల్లనే దేవాలయాలు దొంగతనాలు జరుగుతున్నాయని ఎందుకంటే సొంత ప్రయోజనాల కోసం పేరు కోసం పాకులాడుతూ అభివృద్ధిని పక్కనపెట్టి పెత్తనాల కోసం లాడుతున్నారని. భక్తులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఈ మధ్యకాలంలో. గుంతకల్లు నియోజకవర్గం లో చాలా దేవాలయాలు చోరీలకు గురైయ్యాయి ఇది మరవకనే గార్లదిన్నె మండలంలో. భక్తులకు కొంగుబంగారమైనటువంటి గుంటి కింద సుబ్రహ్మణ్యస్వామి. గురువారం రాత్రి. గుర్తు తెలియని దుండగులు 70 లక్షల నుండి 90 లక్షల విలువ చేసే దుండగులు దోచుకొల్లు వెళ్లారు సమాచారం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని. దర్యాప్తు చేస్తున్నామని గార్లదిన్నె ఎస్ఐ తెలియజేశారు

## డీజీపీ తిరుమలరావు కలిసిన మాజీ ఎస్పీ షేక్షావలి



గుంతకల్లు, సూర్యా న్యూస్: డీజీపీగా .రాష్ట్ర బాధ్యతలు చేపట్టినటువంటి తిరుమల రావును. శుక్రవారం మర్యాదపూర్వకంగా మాజీ ఎస్పీ షేక్షావలి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు అనంతరం డీజీపీ తిరుమలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటినుండి ఎక్కడైనా శాంతి భద్రత లోపిస్తే మీలాంటి మాజీ ఎస్పీలు పోలీస్ సిబ్బంది వారు చికట్టుగా పనిచేసే మాకు తెలియజేస్తే అంతగా ఉండేటట్టు చూస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పామిడి మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్.తదితరులు పాల్గొన్నారు.

## బిందు సేద్యంపై అవగాహన



శాంతిపురం, సూర్య వాస్తవం: బిందు సేద్యం ద్వారా తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేయవచ్చని చిత్తూరు జిల్లా ఏపీఎంఐపి బాలసుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం మండలంలోని రైతులు చేపడుతున్న బిందు సేద్యంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గడ్డూరు గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసులు రెడ్డి పొలంలో అమర్చిన బిందు సేద్యం పరికరాలను పరిశీలించారు.అనంతరం ఆ పరికరాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆమ్లా చికిత్స ద్వారా పూడినట్టి డ్రిప్పర్లను ఎలా బాగు చేయాలో తెలియజేశారు. స్క్రీన్ ఫిల్టర్, హైడ్రోసైక్లోన్ ఫిల్టర్ లను శుభ్రం చేయడం నీటిలో కరిగే ఎరువులను ప్రెషర్ గేజ్ లో 1-2 పాయింట్లు మధ్యలో ఉంచాలన్నారు. అలాగే నీరు డ్రిప్పు ద్వారా పంపే సమయంలో 1.5-2 పాయింట్ల మధ్యలో ప్రెషర్ ఉంచాలన్నారు.కొంతమంది రైతులు లేవనెత్తిన సమస్యలకు డ్రిప్పు వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు సబ్సిడీ ద్వారా డ్రిప్పు పరికరాలు కావాలని ఆయన్ను కోరారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అనుమతులు జారీ చేస్తే మళ్లీ సబ్సిడీ ద్వారా డ్రిప్పులను అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఐఏఓ సాయి శ్రీనివాస్,ఫినోలెక్స్, నాగార్జున కంపెనీల ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

మైదుకూరు సూర్య వాస్తవం: నెహ్రూ యువ కేంద్రం కడప శాఖ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్థానిక కడప రోడ్ మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమీ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ యోగ గురువు "రామ మోహన్" పాల్గొని అకాడమీ యువతీ యువకులకు యోగసాధన చేయడంవల్ల



ఏకాగ్రత, మానసిక ఆనందం, ఒత్తిడిని అధిగమించవచ్చని అన్నారు. అంతేకాకుండా యోగాసనాలు కలిగే ఉపయోగాలను వివిధ ఆసనాలు ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయభాస్కర్ ఫిజికల్ డైరెక్టర్ శేఖర్, వాగ్దాడం శివశంకర్, నెహ్రూ కేంద్ర వాలంటరీలు నరేష్, సురేంద్ర, ఉపేంద్రలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం




హిందూపురం టౌన్, (సూర్య వాస్తవం): హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 36, 37 వార్డ్ లోని అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ సంసిద్ధత లో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐ. సి. డి. యస్ ప్రాజెక్ట్ హిందూపురం సి.డి.పి.ఓరెడ్డి రమణమ్మ, సూపర్‌వైజర్లు శాంతి, అనిత, వార్డ్ కౌన్సిలర్లు భారతి, మహాలక్ష్మి పాల్గొని మూడు సంవత్సరాలు నిండి కొత్తగా నమోదైన పిల్లలచేత సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి. డి.పి.ఓ రెడ్డి రమణమ్మ మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి ఆహ్వానిస్తూ వారికి ఆట పాటల ద్వారా విద్యను ఎలా అందిస్తారు అన్నది తెలియజేసారు. అలాగే వారి తల్లుల చేతుల మీదుగా పిల్లలకు సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. అలాగే వార్డ్ కౌన్సిలర్లు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను తప్పక అంగన్వాడీ కేంద్రానికి పంపాలని అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. సూపెర్వైజర్లు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ప్రతీ రోజు నిర్దిష్ట మెనూ ప్రకారం ఆకు కూరలు మరియు కూరగాయలతో వండిన పౌష్టికఆహారాన్ని పిల్లలకు అందిస్తారని, అలాగే ప్రతీ రోజూ ఉడికించిన గుడ్డు, పాలను ప్రతీ పిల్లవాడికి అందజేస్తారని తెలియజేసారు. అనంతరం అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ప్రీ స్కూల్ పిల్లల చేత యోగాసనాలు వేయించి, అలాగే వారి తల్లిదండ్రులకు యోగ ప్రాముఖ్యత ను వివరించడం జరిగింది. కార్యక్రమంలో సి. డి.పి.ఓ రెడ్డి రమణమ్మ, సూపెర్వైజర్లు శాంతి, అనిత, వార్డ్ కౌన్సిలర్లు భారతి, మహాలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్





కుప్పం, సూర్య వాస్తవం: ఈ నెల 25, 26 తేదీలలో కుప్పం నియోజకవర్గ పర్యటనకు విచ్చేయనున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లపై చిత్తూరు జిల్లా కలెక్టర్ షగిలి షన్మోహన్ శుక్రవారం కుప్పం టిడిపి నేతలు, అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఇంకా సీఎం పర్యటన ఏర్పాట్ల షెడ్యూలు విడుదల కాలేదు. అయితే ముందస్తుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెసి పి.శ్రీనివాసులు కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం, ఇతర నేతలు అధికారులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జితేందర్ గౌడ్



గుంతకల్లు సూర్యా న్యూస్: నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి పలు మంత్రులు హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఎక్సైంజి గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్రాని మర్యాద పూర్వకంగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జితేంద్ర గౌడ్ కలిశారు అనంతరం మంత్రులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నుంచి మీ కుటుంబం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సేవ చేసి గుర్తుండిపోయారు ఇప్పటికి కూడా మీ పైన సందర్భాల్లో నీకు పని చేసిన వారిని పార్టీ కచ్చితంగా గుర్తింపు ఉంటుందని తెలియజేశారు అనంతరం మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీలోనే ఉన్నాము చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉంటూ వారు అడుగుజాడల్లో నడుచుకుంటాము పదవులు ఉన్నా లేకపోయినా పార్టీ కోసం పని చేస్తామని తెలియజేశారు ఈకార్యక్రమంలో పామిడి పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ తదితరులు కలిశారు.



## ఇసుక, మట్టి అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

కాశి నాయన సూర్య వాస్తవం: మండలము లో ఇసుక, మట్టి అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మండల తహశీల్దార్ వి. ఆర్.వి.ఎన్ కృష్ణ హెచ్చరించారు. శుక్రవారం తన కార్యాలయంలో జేసిబి, ట్రాక్టర్ల యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక, మట్టి తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారుమండల పరిధిలోని ఏరు, చెరువు లనుండి జే.సి.బిల ద్వారా గాని ట్రాక్టర్ల ద్వారా గాని ఇసుక , మట్టి కావలసిన వారు తప్పని సరిగా తహశీల్దారు అనుమతి పొందాలని అలాగే చెరువు, కాలువలలో మట్టి కావలసిన వారు నీటి పారుదల శాఖ అధికారులనుంచి అనుమతులు పొందాలని సూచించారు. అలాకాకుండా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక, మట్టి తరలించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ప్రసన్న, ఆర్.ఐ దక్షిణా మూర్తి, వి.ఆర్.ఓ లు జెసిబి, ట్రాక్టర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా పరిపాలన ఏర్పాటుకు శ్రీకారం

### టిడిపి ఇన్చార్జి ముక్కా,జనసైనికుడు అరవ శ్రీధర్





**రైల్వే కోడూరు సూర్యవాస్తవం :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా వైసిపికి చెందిన ఎమ్మెల్యే పరిపాలన గురువారం నాటితో అంతమైపోయిందని నేటి నుండి రైల్వే కోడూరు నియోజకవర్గానికి టిడిపి ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి ప్రియ శిష్యుడు జనసేన అసెంబ్లీ అభ్యర్థి అరవ శ్రీధర్ పరిపాలన శుక్రవారం నుండి ప్రారంభం కానున్నది, ఇందులో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నియోజకవర్గం నూతన పరిపాలన విధానానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిసింది. ఇటీవల రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాలుగా దళిత నియోజకవర్గం అయినందున ఇటీవల వైసిపి పార్టీకి చెందిన అభ్యర్థి ఓడిపోవడం అదే కోవలో జనసేన అభ్యర్థి గెలుపు రావడం ముక్కా రూపా నంద రెడ్డికి టిడిపి పగ్గాలు రావడం అలుపు ఎరగని యోదుడిగా రూపానంద రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు ఏక మనస్తత్వంతో అభ్యర్థి గెలవాలని జండా ఎగరేయాల అని నినాదంతో రైల్వేకోడూరు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అభ్యర్థిని గెలిపించుకుని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని అటు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇటు జనసైనికుడు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా అభ్యర్థిని గెలిపించు కోవడం రూపానంద రెడ్డికి అధిష్టానం వద్ద తిరు గులేని విజయ బోవుట దొరికిందని రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రముఖ రాజకీయ విశ్లేషకుల భావన. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలోదిష్టవేసినఅభివృద్ధిని రూపానం దరెడ్డి తోనే ప్రారంభం అవుతుందని ఐదు మండలాలలోని రాజకీయఅనుభవంకలిగినవ్యక్తులు చర్చించుకుంటున్నారు.ఆనాడుటిడిపిరథసారధి కట్టా నారాయణయ్యస్థానంనుండిమరో మారు రూపానంద రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని టిడిపి కంచుకోటగా తయారు చేసేందుకు కింగ్ మేకర్ ముక్కా రూపానంద రెడ్డి ముందడుగులు వేయనున్నారని తెలిసింది. తన ప్రియ శిష్యుడు ఆరవ శ్రీధర్ ముక్కావారి పల్లి సర్పంచ్ స్థాయి నుండి రాష్ట్ర శాసనసభకు ఎంపిక కావడం విశేషమని రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి పై చర్చించుకుంటున్నారు.

## వీకోట పట్టణంలో ఘనంగా తేదేపా నాయకులు, కార్యకర్తలు సంబరాలు



**వీకోట సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులుగా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా చిత్తూర్ జిల్లా వీకోట మండలానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసి స్థానికంగా ఉన్న దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తదనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్స్ పంచుకోవడం జరిగింది. 2.5 సంవత్సరాల క్రితం ప్రతిపక్ష హోదాలో ఉన్న చంద్రబాబు నాయుడిని, ఆయన కుటుంభం పట్ల అప్పుడు అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసెంబ్లీ సాక్షిగా చేసిన అవమానాన్ని తట్టుకోలేక ఇది గౌరవ సభ కాదు కౌరవ సభ అని సంబోధించి మళ్ళీ నేను ముఖ్యమంత్రి గానే గౌరవంగా ఈ అసెంబ్లీ లో అడుగుపెడ్తానని శబధం చేసి దాన్ని నేడు నెరవేర్చిన మా నాయకుడు చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వీకోట మండల తెలుగుదేశం పార్టీ కుటుంభ సభ్యులు తెలిపారు. అలాగే 5 సారి ఎమ్మెల్యేగా నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న అమరనాథ్ రెడ్డికి కూడా శుభాకాంక్షలు తెలపడంజరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రంగనాథ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు , జిల్లా యువత ప్రధాన కార్యదర్శి శభరిష్ , సీనియర్ నాయకులు చౌడప్ప, మండల ప్రధాన కార్యదర్శిఈశ్వర్,సీనియర్నాయకడు నాగభూషణం,రాంబాబు, అన్ని పంచాయతీల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత




**అనంతపురం వైద్యం (సూర్య వాస్తవం) :** పదవఅంతర్జాతీయయోగాదినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య విద్యార్థులు,నర్సులు,మినిస్టీరియల్ స్టాఫ్, సెక్యూరిటీ స్టాఫ్, శానిటేషన్ సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, మనతోపాటు సమాజంలోని అందరినీ యోగాకి సంసిద్ధత చేయాలని, యోగ ద్వారా పరిపూర్ణ ఆరోగ్యాన్ని ఆనందాన్ని పొందుతా మని తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎస్ ఎస్ వేంకటేశ్వర రావు మాట్లాడుతూ దీర్ఘకాలిక నొప్పులు, జబ్బులను యోగా మరియు ప్రాణాయా మంతో నయం చేయవచ్చు అని, మానసిక ఒత్తిడిని అధిగమించడానికి, మానసిక ఉల్లాసానికి యోగ ఎంతగానో సహకరిస్తుందని వైద్య విద్యార్థులు ప్రతిరోజు యోగా బ్యాసన చేయడం ద్వారా ఏకాగ్రత కుదురుతుందని తెలిపారు. తరువాత యోగా శిక్షకులు మారుతి ప్రసాద్, హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ యోగా శిక్షకులు డాక్టర్ శంకర్ నారాయణ, ప్రాణాయామ యోగ శిక్షకులు ముద్దారి నాని నఓమి ల పర్యవేక్షణలో అందరితో యోగ ప్రోటోకాల్ ప్రకారము యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ మీనాక్షమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికాంత్ రమణఅల్పాహారాన్నిఅందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ తెలుగుమధుసూదన్, డాక్టర్ ఉమామహేశ్వరరావు, ఉమెన్స్ హాస్టల్ వార్డెన్ ప్రొఫెసర్ డాక్టర్ సుచిత్ర శౌరి, మెన్స్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ గాలేటి చంద్రశేఖర్, ఆర్ ఎం ఓ లు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత, డాక్టర్ సునీత, డాక్టర్ భాస్కర్ నాయక్, డాక్టర్ వరదరాజులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, నర్సింగ్ సూపర్ ఇంటెండెంట్ రజని, , ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్, నర్సులు సంఘం ప్రెసిడెంట్ శ్రీదేవి, ఎర్రమల సుజిత తదితరులు పాల్గొన్నారు.

- ➤ ఆరోగ్యవంతమైన జీవితానికి యోగ సాధన చెయ్యాలి
- ➤ సమాజంలో అందరికీ యోగాను చేరువ చేయాలి
- ➤ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు
- ➤ ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: అదనపు ఎస్పీ




**కడప బ్యూరో సూర్యవాస్తవం :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు నగరంలోని ఉమేష్ చంద్ర స్మారక కళ్యాణ మండపంలో శుక్రవారం ఘనంగా యోగా దినోత్సవం నిర్వహించారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్ గారు పాల్గొని, పోలీసు అధికారులు, సిబ్బందితో కలసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపుఎస్పీ లోసారి సుధాకర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ జీవనశైలిలో యోగానుఒకభాగంగాచేసుకోవాలన్నారు.ప్రతీరోజూయోగా చేయడంతో అనారోగ్యసమస్యలుదూరంకావడంతోపాటు, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందన్నారు. కావున, పోలీసు అధికారులు, సిబ్బంది శారీరక, మానసిక సమతుల్యం కోసం తప్పనిసరిగా యోగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఎ.ఆర్ డిఎస్పీ మురళీధర్,డి.టి.సిడిఎస్పీరవికుమార్,మహిళాపోలీస్‌స్టేషన్‌డిఎస్పీ రమాకాంత్,ఆర్.ఐలు ఆనంద్, వీరేష్, శ్రీశైల రెడ్డి, టైటాస్, వన్ టౌన్ సి.ఐ భాస్కర్ రెడ్డి,చిన్నచౌక్‌సి.ఐనరసింహారెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయ విస్తరణకు ఏపీసిఎన్ ఎఫ్ ప్రణాళికలు

**శాంతిపురం సూర్య వాస్తవం :** శాంతిపురం మండలం లో ప్రకృతి వ్యవసాయ క్షేత్ర సందర్శన కోసం జిల్లా అధికారులు శాంతిపురం మహిళా మండలం సమాఖ్యలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమావేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో భాగంగా కుప్పం నియోజకవర్గం లో 2024-25 సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా రైతులను ఖరీఫ్ సీజన్ లో పూర్తి స్థాయిలో నవధాన్యాల సాగుపై దృష్టి పెట్టాలని అంతర పంటలు వేసుకొని బీడులేని భూములుగా మార్చాలని అన్నారు. మరియు పండ్ల తోటలలో అంతరపంటలు గురించి 2024-25 సంవత్సరం ప్రణాళిక గురించిస్టేట్ టీం చంద్రశేఖర్ ,సురేంద్రరెడ్డి , వాసు డీపీఎం పీ శ్రీనివాసులు డి.ఎల్ఎం.పీమండలస్థాయిసిబ్బందితోసమావేశంనిర్వహించారు. సమావేశానికి మాస్టర్ ట్రైనర్స్ ఐసిఆర్పీలు యూనిట్ ఇన్చార్జిలు లు హాజరయ్యారు.




## శ్రీ వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవానికి హాజరైన ముక్కా వరలక్ష్మి



**రైల్వే కోడూరు/ఓబులవారిపల్లె (సూర్య వాస్తవం) :** నియోజకవర్గం ఓబుల వారిపల్లె మండలం కటిక వారి పల్లి గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణానికి రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణిముక్కావరలక్ష్మిహాజర య్యారు. అనంతరం ఆలయ కమిటీ వారు ముక్కావరలక్ష్మినిసన్మానించి ఆమెకు తీర్థప్రసాదాలనుఅందచేశారు. ఈకార్యక్రమంలో అరిగెల శ్రీనివాసులు, కటికం నాగేంద్ర,లీలావతి, ధనంజయ, మల్లికార్జున, సింగమల రఘునాథరెడ్డి, కూటమినాయకులుజనసేనబిజెపి తెలుగుదేశం పార్టీల తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో శారీరక, మానసిక వికాసం సాకారం అవుతుంది



**అన్నమయ్య సూర్య వాస్తవం :** యోగాతో శారీరక, మానసిక వికాసం సాకారం అవుతుందని జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాశ్ రెడ్డి అన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను స్కాట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో 1200 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డికి స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పూల బొకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన యోగ ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరిస్తూ మనిషి వ్యక్తిత్వ వికాసానికి యోగ ఎంతగానో దోహదపడుతుందన్నారు. యోగాను జాతి, మత, కుల, లింగ బేధం, చిన్న, పెద్ద తేడా లేకుండా ఎవరైనా ఆచరించవచ్చన్నారు. హింస, ఘర్షణలతో సతమతమవుతున్న ప్రపంచ మానవులందరిని శాంతి మార్గంలో నడిపించడానికి యోగ దోహద పడుతుందన్నారు. భారత్ యోగాకు పుట్టినిల్లు అని, ఐదువేల సంవత్సరాల క్రితం పతంజలి మహర్షి యోగ శాస్త్రానికి రూపకల్పన చేశాడన్నారు. యోగా, ప్రాణాయామం, విశ్రాంతి, మంచి ఆహారం మంచి ఆరోగ్యానికి మూలస్థంభాలని అన్నారు.మనిషి పకృతితో మమేకం కావడానికి, పరిపూర్ణ ఆరోగ్యానికి, మంచి భావనలు కలగడానికి, మానసిక ఒత్తిడిల నుంచి విముక్తి పొందడానికి యోగాసనాలు దోహద పడతా యన్నారు. కాబట్టిప్రతి ఒక్కరు యోగాను దైనందిక జీవనంలో అంతర్లీనంగా చేసుకుంటామని ప్రతినభూనాలన్నారు. అనంతరం యోగ శిక్షకురాలు విజయలక్ష్మి సూక్ష్మ వ్యాయామాలు, సూర్య నమస్కారాలు, ప్రాణయామాలతో పాటు అనేక ఆసనాలను నిలబడి, కూర్చుని డీఈఓ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల చేత చేయించారు. అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు డీఈవో బహుమతులు అందజేశారు. స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు తృతీయ సోపాన్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా స్కాట్స్ అండ్ గైడ్స్విద్యార్థులుప్రదర్శించినవిన్యాసాలు పలువురిని ఆకర్షించాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, యోగ జిల్లా నోడల్ అధికారి జనార్ధన్, స్కాట్స్ అండ్ గైడ్స్ జిల్లా ట్రెజరర్ మార్ల ఓబుల్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, స్కాట్స్ అండ్ గైడ్స్ అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, ట్రైనర్ విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

➤ పకృతితో మమేకం, పరిపూర్ణ ఆరోగ్యం యోగతో సాధ్యం

➤ యోగాతో మానసిక ఒత్తిళ్ళ నుంచి విముక్తి లభిస్తుంది

➤ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో డీఈవో శివప్రకాష్‌రెడ్డి వెల్లడి



# వైయస్ షర్మిల సంచలన నిర్ణయం : -కాంగ్రెస్ కమిటీలన్నీ రద్దు

**అమరావతి సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీలో ఉన్న అన్ని విభాగాలను రద్దు చేస్తున్నట్లు శుక్రవారం నాడు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఇటీవల అమే పార్టీ హైకమాండ్ ను కలసి వచ్చిన విషయం తెలిసిందే....పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా కమిటలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ఎన్నికల అనంతరం కొత్త వారితో కమిటీలను నియమించవచ్చన్న భావనతోనే ఈ నిర్ణయం తీసుకుని ఉంటారని కాంగ్రెస్ పార్టీ లో బహిరంగ భోగట్టా .....

# మంత్రముగ్ధుల్ని చేసే కరుణశ్రీ కమనీయ కవిత్వం

– ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



**మైదుకూరు సూర్య వాస్తవం :** కరుణశ్రీ గా ప్రసిద్ధులైన జంధ్యాల పాపయ్య శాస్త్రి కవిత్వం ప్రత్యేక శైలిని కలిగి, ఆలోచనాత్మకంగా ఉండి పాఠకుల్ని మంత్రముగ్ధుల్ని చేస్తుందని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో శుక్రవారం ఉదయం జంధ్యాల పాపయ్య శాస్త్రి 32వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కరుణ శ్రీ రాసిన ఉదయశ్రీ. కరుణ శ్రీ,విజయ శ్రీ, లలిత సుగుణ జాల తెలుగు బాల,ప్రేమ మూర్తి,స్వప్న వాసదత్తం, భాగవత వైజయంతిక గ్రంథాలు తెలుగు సాహిత్య లోకంలో శాశ్వత స్థానాన్ని సంపాదిం చుకున్నాయన్నారు. కవి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి కరుణ శ్రీ కవిత్వం సంప్రదాయ, ఆధునిక, ఆధ్యాత్మిక అంశాలతో కలిసి ఉంటుందని, కరుణ శ్రీ లాంటి మహోన్నత కవి మనకు లభించడం ఆంధ్రుల అదృష్టమే అన్నారు. విశ్రాంత తెలుగు అధ్యా పకులుజీవకల సత్యనారాయణమాట్లాడుతూ జంధ్యాల పాపయ్య శాస్త్రినవరసాల్లో కరుణ రసాన్ని తన కావ్యాల్లో అత్యద్భుతంగా ఉపయోగిం చుకున్నారని అయన రాసిన ఎక్కువ కావ్యాలు కరుణ రసాత్మకంగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు గంగయ్య, గండి రామ సుబ్బయ్య, రవీంద్రనాథ్ రెడ్డి, గంగయ్య యాదవ్, వెంకటరమణ, గడికోట రెడ్డయ్య,మాదిరెడ్డి వెంకటరమణ,బాల ఓబయ్య, జ్యోతి జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పెన్షన్ పెంచడం సంతోషం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ 6000 రూపాయలకు పెంచడం ఎంతో సంతోషకరమని ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సొసైటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి దివ్యాంగుల తరపున ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, చలపతిరావు, రషీద్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రకారము సామాజిక పింఛన్లు మరియు దివ్యాంగుల పెన్షన్ 3000 నుండి 6000 చేస్తానని హామీ ఇచ్చి జులై నెలలో దివ్యాంగుల కు 6000 పెన్షన్ తో పాటు మూడు నెలల బకాయిలతో కలిపి మొత్తం 15 వేల రూపాయలు, వృద్ధులు వితంతువులకు 4000 పింఛను మరియు బకాయిలు 3000 కలిపి 7,000 ఇవ్వడం జరుగుతుందని, దివ్యాంగుల పెన్షన్ పెంపు ఫైళ్ళపై సంతకం పెట్టి జీవో కూడా విడుదల చేయడం జరిగిందని దీనివలన దివ్యాంగుల కుటుంబాలతో పాటు వృద్ధులు, వితంతువుల కుటుంబాలు కూడా చాలా సంతోషంగా ఉన్నాయన్నారు. అంతేకాకుండా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి దివ్యాంగుల ఉద్యోగాలలో రిజర్వేషన్లనన నాలుగు శాతం నుంచి ఐదు శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన ఈ సందర్భంగా దివ్యాంగులు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుచున్నామని తెలిపారు. మ్యారేజ్ ఫండ్స్ కూడా ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వంలో దివ్యాంగుల పెన్షన్ ఒక రూపాయి కూడా పెంచలేదని, ఆ మూడు వేల రూపాయలు కూడా టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పెంచిన పింఛన్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ ఉపాధ్యక్షులు కాజాముద్దీన్, నారాయణ, వెంకటసుబ్బయ్య సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మంచి ఆరోగ్యం



**రైల్వే కోడూరు సూర్యవాస్తవం :** రైల్వే కోడూరు మండలంలోని అనంత రాజుపేట డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ కళాశాల నందు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ గోపాల్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ సెల్ ఆధర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న నిర్వహిస్తున్నామని అదేవిధంగా విశిష్టతను కళాశాల విద్యార్థులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యాన కళాశాల విద్యార్థులకు నన్నూరి వెంకట శివ యోగ పై అవగాహన కల్పించి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ వెంకట శివ ను సన్మానించారు. లీలావతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వై దీప్తి కిరణ్ నిచ్చల రవిశంకర్ బాబు ఫిజికల్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.




**సిద్దవటం సూర్యవాస్తవం :** యోగా చేయడం వల్ల మంచి ఆరోగ్యం చేకూరుతుందని సిద్దవటం జెడ్పీ ఉన్నత ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు మాట్లాడుతూ యోగా అంటే ఒక శారీరక శ్రమ మాత్రమే కాదని శ్వాస వ్యాయామాలు ఉంటాయన్నారు. ఒత్తిడిని, ఆందోళనను నిరాశను తగ్గించడానికి సహాయ పడుతుందన్నారు. ఫిజికల్ డైరెక్టర్ రెడ్డెమ్మ మాట్లాడుతూ యోగాలో ఆసనాలు ప్రాణవాయువు, ధ్యానం, మొదలగు అష్టాంగ నియమాలు ఉన్నాయని యోగ సాధన ద్వారా అనేక మానశిక, శారీరక కార్యాక్రమాలు ఉన్నాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ముఖ్య అతిథులుగా సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, ఆర్.ఎం.ఓలు డాక్టర్ హేమలత, పద్మజ

**అనంతపురం వైద్యం (సూర్యవాస్తవం) :** మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో యోగా కూడా ఒక భాగమైపోయిందని అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురంలోని ప్రభుత్వమెడికల్కళాశాలలోశుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సూపరింటెండెంట్ సహా ఆర్.ఎం.ఓలు డాక్టర్ గుజ్జల హేమలత, డాక్టర్ పద్మజ ముఖ్యఅతిథులుగా హాజరై తమ సందేశాన్నిచ్చారు. డాక్టర్ హేమలత మాట్లాడుతూ యోగాతో ఎన్నెన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఉదయం లేవగానేరోజూగంటసేపుయోగాచేస్తేఅందంతోపాటుఆరోగ్యంగా ఉండగలమని తెలిపారు. మన సంస్కృతి చాలా గొప్పదని గుర్తు చేశారు. వాటిని కాపాడుకోవడమేగాకభావి తరాలకూ అందించే బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. శారీరక, మానసిక సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సులువైన మార్గ మని కూడా ఆమెవివరించారు. శరీరాన్ని, మనస్సును ఏకం చేసే శక్తి యోగాకు ఉందని స్పష్టంచేశారు. ఆర్. ఎం. ఓడాక్టర్పద్మజమాట్లాడుతూయోగాతో ఆరోగ్యవంతమైన జీవనం సొంతమవ్వడమే కాకుండా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్య ప్రయోజనాలను పొందగలమని తెలిపారు. కార్యక్రమంలో సిస్టర్స్ నమోమి,శ్రీదేవి, యోగా గురువు మారుతీ ప్రసాద్, మైక్రో బయాలజీ విభాగం ట్యూటర్ పరదేశీనాయుడు, మెడికల్ కాలేజ్ పీడీ నారాయణ, సైకియాట్రిస్ట్ అసిస్టెంట్ప్రొఫెసర్వరదరాజులు,పీడియాట్రిక్శంకర్నారాయణ, గైనకాలజిస్ట్ డాక్టర్ సుచిత్ర, మెడికోలు, సిస్టర్లు, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు



## రాష్ట్ర డీజిజీనీ మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ ఆఫీసర్ సంఘం సభ్యులు పెద్దయ్య



**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డీ జి పి తిరుమల రావుని అనంతపురం జిల్లా14 బెటాలియన్ అధ్యక్షులు , ఏపీ రాష్ట్ర పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సంఘం సభ్యుడు పెదయ్య శుక్రవారం నాడు డీ.జి.పి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పెద్దయ్య పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### కడప ఆర్డీఓ మధుసూదన్



**కడప ప్రతినిధి సూర్య వాస్తవం :** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కడప ఆర్డీఓ జి.ఆర్‌మధుసూదన్ హెచ్చరిం చారు. కడప ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారంఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమరవాణాజరగకుండా సిద్దవటం, ఒంటిమిట్ట, కడప, చెన్నూరు, వల్లూరు, తదితర సచివాలయాల్లో రెవిన్యూ,పోలీస్,మైన్స్ అండ్ జియాలాజీ శాఖల అధికారుల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వల్లూరు మండలం ఆదినిమ్మాయపల్లె ఇసుక రీచ్ లో అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తుండడంతో కడప డివిజన్ పరిధిలోని అన్ని సచివాలయాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డీఓ తెలిపారు.

## మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక రాంబాబుహాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న తులసమ్మ అనే మహిళ కి రక్తం తక్కువగా ఉండటంతో బి నెగిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారుమేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే.లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు అశోక్ కుమార్ రెడ్డి చేత సురక్ష బ్లడ్ బ్యాంక్ నందు బి నెగటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలోఫౌండర్‌టౌన్‌వైస్ ప్రెసిడెంట్‌మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు చెల్లించుకున్న తెలుగుదేశం పార్టీ నేతలు

**రామకుప్పం సూర్య వాస్తవం:** తమిళనాడు రాష్ట్రం తిరువన్నమలై గిరి వల్లం వద్ద 14 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అవటంతో మొక్కు తీర్చుకున్న టిడిపి నేతలు మనోహర్, మోహన్, శంకర్, గిరిదాసు, వేణు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే అమరావతికి మహర్దశ

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ ప్రజా వేదికను కూల్చడంతో మొదలుపెట్టిన జగన్మోహన్ రెడ్డి పాలన ఇవాళ అదే ప్రజలు జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వాన్ని కూల్చేశారు. నిరంకుశత్వం, రౌడీయిజం, అణచివేత, వీటిని అవలంబించిన ఏ నాయకుడు చరిత్రలో బాగుపడినట్లు దాఖలాలు లేవు. ప్రజలు ఎన్నుకునింది రాజ్యాంగబద్ధంగా పాలించడానికి తప్ప నిరంకుశత్వంతో కాదు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఉన్న అమరావతిని పక్కనపెట్టి మూడు రాజధానులు అని మూడు ముక్కలాటలాడిన జగన్మోహన్ రెడ్డిని ఇవాళ అదే ప్రజలు ధిక్కరిం చారు, రివర్స్ స్టాండరింగ్ పేరుతో సాఫీగా సాగుతున్న పోలవరం పనులను మధ్యలో ఆపేసి అది పూర్తవకుండా అడ్డుపడిన ఘనత వైసిపి ప్రభుత్వాన్నిదే, అప్పులు చేసి రాష్ట్రాన్ని పదేళ్లు వెనక్కి నెట్టిన ఘనత కూడా వైసిపి ప్రభుత్వానిదే. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి నుంచి అభివృద్ధిని కోరుకున్నారు, కానీ అదే అభివృద్ధిరాష్ట్రప్రజలకు అందివ్వడంలో జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారు.అది ఎంతవరకు చేరిందంటే పక్క రాష్ట్రాలవాళ్ళుమన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎగతాళి చేస్తూ రీల్స్ చేసేదాకా వచ్చింది. అభివృద్ధి అంటే అమ్మ ఒడి,ఆసరా పథకాలు అనుకున్నారు కాబట్టే, ఇవాళ అభివృద్ధి అంటే ఆంధ్ర రాష్ట్ర మహాబల దూరంలో ఉంది. ఆంధ్ర రాష్ట్రానికి తరలి రావాల్సిన పరిశ్రమలు ఐటి కంపెనీలు ఈ వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి అవలంబించిన నిరంకుషత్వానికి భయపడి పక్క రాష్ట్రాలకు తరలి పోవడం మనమందరం చూసాం. వేల కోట్ల పెట్టుబడి పెట్టిన అమరావతి నగరాన్ని భూతల రాజ్యాంగ మార్చేసి రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ని దేశం మొత్తంలో నవ్వుల పాలు చేసింది ఈ వైసీపీ ప్రభుత్వం,మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలు గుంపు గుత్తగా ఓట్లు వేసి గెలిపిస్తే ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకపోగా ముస్లింల మీద ముస్లిం మహిళల మీద దాడులు హత్యలు జరుగుతుంటే అస్సలు నోరు కూడా మెదపలేదు ముస్లిం సమాజానికి చెందిన ఆస్తులు ఆక్రమణకు గురవుతుంటే వాటిపైన ఎలాంటి చర్యలు తీసుకోలేదు వైసీపీ గూండాలు రౌడీలు ముస్లింల మీదదాడులుచేస్తుంటే వాళ్లని అదుపు చేయకపోగా నోరెత్తి ఒక్క మాట కూడా అనలేదు. మరి ముఖ్యంగా కర్నూలు అబ్దుల్ సలాం పలమనేరుకుచెందినమిస్బాఉదంతాలే ఉదాహరణలు.అదేవిధంగానారా చంద్రబాబు నాయుడు బిజెపితోపొత్తుపెట్టుకున్నాకూడా నారా చంద్రబాబు నాయుడుఆదర్శాలుఆయన సెక్యులర్ భావజాలాన్ని బలంగా నమ్మిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లింలు ఈసారి జగన్మోహన్ రెడ్డి వస్తే తమకు ఎటువంటి అభివృద్ధి జరగదు అని గ్రహించి 2024 ఎన్నికల్లో గుంపు గుత్తగా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించారు అని ఆమె తెలియజేశారు.

# బద్వేల్ పట్టణంలో బీసీ భవనం ఏర్పాటు చేయాలి



### పూలే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి – ఆవాజ్ పట్టణ అధ్యక్షుడు సత్తార్

**బద్వేల్ (సూర్య వాస్తవం) :** బద్వేల్ పట్టణంలో బీసీ భవనముతో పాటు పూలే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని అవాజ్ పట్టణ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ సత్తార్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగ వెంకటరమణ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నాడు అవాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బద్వేల్ పట్టణంలో బీసీలు 60 వేల పైన ఉన్నారని, ఇంతమంది ఉన్నా బద్వేల్ పట్టణంలో ఒక బీసీ భవనం లేకపోవడం విచారించదగ్గ విషయమని, బీసీ లందరూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిం చుకొనుటకు ఉపయోగకరమని వారన్నారు. ప్రభుత్వాలు మారిన, అధికారులకు ప్రజాప్రతినిధు లకు ప్రజా సంఘాలుగా విన్నవించుకున్న పట్టించుకోకపోవడం చాలా అన్యాయమని, ప్రస్తుత ప్రభుత్వ అయినా బీసీ భవనం స్థలం, అంబేద్కర్ పూలే స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. బీసీ భవనం ఏర్పాటు చేయకపోతే బీసీలమంతా ఏకమై ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలోఆవాజ్ ఉపాధ్యక్షుడు ఖాజా గౌస్, నాయకులు కె వి.రసూల్, రహీం నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ విగ్రహాన్ని తొలగించొద్దు



### – వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి

**చెన్నూరు సూర్యవాస్తవం :** యోగి వేమన విశ్వ విద్యాలయం ప్రాంగణంలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కొందరు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తొలగించమని వైస్ ఛాన్సర్ కు వినతి పత్రం అందించడం బాధాకరమని వైఎస్ఆర్సిపి జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి అన్నారు, గురువారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, ఒకప్పుడు యోగి వేమన విశ్వవిద్యాలయం కడప జిల్లాకు వచ్చేందుకు ఎంతో కృషి చేయడంతో పాటు, విద్యా వ్యవస్థకు ఆయన చేసినటువంటి కృషి మరువలేనిదని ఆయన అన్నారు, అలాంటి మహానుభావునికి ఆనాడు పలాభిషేకం చేసిన యోగి విశ్వవిద్యాలయంలో నేడు ఆయన విగ్రహాన్ని తొలగించాలని కోరడం దుర్మార్గమని ఆయన అన్నారు, రాజకీయాలలో విద్యా వ్యవస్థను బ్రస్ట్ పట్టించే విధంగా ఉండరాదని, నేడు ఒక పార్టీ అధికారంలో ఉంటే, మరోసారి ఇంకో పార్టీ అధికారంలోకి రావడం సహజమని అలాంటి పరిస్థితులలో ఇలాంటి నాయకుల విగ్రహాలు కూల దోయాలని కోరడం సమంజసం కాదని ఆయన తెలిపారు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎంతోమంది విద్యార్థుల కల నెరవేర్చి వారి ఉన్నతాభివృద్దికి దోహద్ద పడిన వ్యక్తని ఆయన కొనియాడారు, డాక్టర్ వైయస్సార్ ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి నేడు మంచి మంచి పదవులలో హొదాలలో ఉన్నారని ఆయన గుర్తు చేశారు, ఆయన విద్యా రంగానికి చేసినటువంటి కృషి చిరస్థాయిగా నిలిచిపోయాయని,అలాంటివ్యక్తి విగ్రహాన్ని తొలగించాలాని కోరడం మానుకోవాలని ఆయన కోరారు..

## ప్రొద్దుటూరు ఎమ్మెల్యే గా నంద్యాల వరదరాజులరెడ్డి ప్రమాణ స్వీకారం

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం) :** ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తెలుగు దేశం పార్టీ నుండి గెలుపొందిన నంద్యాల వరద రాజుల రెడ్డి శుక్రవారం అమరావతిలో ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలో జరుగు తున్న ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారంలో ప్రొటీన్ స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణం చేయించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రొద్దుటూరు



నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డిపై వరదరాజులరెడ్డి గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రొద్దుటూరు నుండి 5 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన, విభజిత ఆంధ్రప్రదేశ్ నుండి మరోసారి ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా గెలుపొంది ఆరోసారి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం : అంతర్జాతీయ యోగా దినోత్సవం



**పోతు గుంట రమేష్ నాయుడు**

**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి యోగ ఆసనాలు వేయడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి మనిషికి శారీరక మానసిక సామర్థ్యాన్ని పెంపొందించి మనిషికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేదే యోగ అని అన్నారు. యోగాసనాలతో శారీరక దృఢత్వం మానసిక వికాసం సొంతం యోగ ప్రక్రియతోనే మానసిక వికాసం సాధ్యమని సమస్త ప్రపంచం విశ్వసించింది అని అన్నారు. అలాగే వసుదైవ కుటుంబం అని మనం అంటుంటాం వసుదైవ కుటుంబానికి యోగ అంటే ఒకే ప్రపంచం ఒకే కుటుంబం రూపంలో అందరి సంక్షేమం కోసం యోగా అందర్నీ ఏకం చేసే ముందుకు తీసుకువెళ్లడమే యోగాస్ఫూర్తి ఇది మన భారత దేశంలో జూన్ 21న ప్రారంభమై నేటికీ పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అంతర్జాతీయంగా ఎన్నో దేశాల్లో ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడం మనందరికీ కూడా మంచి పరిణామం అని భారత దేశ కీర్తి ప్రతిష్టలు ఇది ఒక రకంగా పెంపొందించింది అనడానికి ఎలాంటి అతిశయోక్తి లేదు ప్రజలందరూ కూడా తమ నిత్యజీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకొని ప్రతిరోజు యోగా చేస్తే సూర్య నమస్కారాలు వల్ల ఎంతో ఉపయోగ ఉంటుందని వారి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుకోగల ఆదినారాయణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు రమణ మరియు జీకే నాగరాజు బిజెపి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ బిజెపి యువమోర్చా మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ బిజెపి మండల ఉపాధ్యక్షులు కే సురేష్ బిజెపి నాయకులు వేణుగోపాల్ ఆచారి రమణ నాగేశ్వరరావు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

**యోగా-శ్వాస మీద ధ్యాస నీకై నువ్వు చేసే అన్వేషణ**

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్**

**ఆరోగ్యానికి మించిన ఆనందం లేదు -రోజు కాసేపు యోగ చేయండి ఆరోగ్యంగా ఉండండి**



**మైదుకూరు సూర్యవాస్తవం :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మైదుకూరులో శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్ బి ఎస్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థులకు యోగాసనాలు ప్రదర్శించి యోగ వ్యాయామం యొక్క ప్రాముఖ్యత ఆరోగ్యంపై సూచనలు సలహాలు తెలుపడం జరిగింది. మనసును పరమాత్మతో జోడిస్తూ శరీరానికి సాత్విక ఆహారాన్ని సరైన వ్యాయామాన్ని తగినంత విశ్రాంతినిస్తూ సంబంధాలతో ప్రేమ క్షమా దయ సామరస్యతను కలిగి ఉంటూ కర్మలోని నిమిత్తంగా సమర్పణ భావంతో ఉంటూ సదా ఆనంద స్థితిని అనుభూతి చెందుతూ సమతుల్య జీవితాన్ని అందించేందుకు సాటిలేని మేటి సాధనే యోగ అని యోగా అనే పదం సంస్కృతం నుంచి పుట్టిందని అప్పట్లో దీన్ని యూజ్ అనే వారిని కాలక్రమైనా ఇది యోగా గా మారింది దీని అర్థం ఏకం చేయడం లేదా ఒకే దగ్గరకు చేర్చడం అంటే మనసు శరీరాన్ని ఏకం చేసి ఆరోగ్యాన్ని అందించే సాధనం బరువులు ఎత్తకుండా పరుగులు పెట్టకుండా చేసే వ్యాయామం యోగాని యోగ ఆరోగ్యాన్ని పెంపొందింప చేస్తుందని యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలనియోగాలో యమ నియమ ఆసన ప్రణాసన ధ్యాన ప్రత్యామ్నాయ సమాధి కార్యరచన ద్వారా నిమిత్తమై ఉంటుందని శరీర శుద్ధిక్రియలలో మౌలిక ప్రార్థన విశుద్ధ చక్ర ఉచ్చారణ స్థల శుద్ధి బుద్ధి మరియు దృతి శక్తి వికాస్ స్మరణ శక్తి వికాస్ మేదో శక్తి వికాసం



నేత్ర శక్తి చెవి మరియు చక్కెర శక్తి వికాసం మెడశక్తి సంపూర్ణ జలశక్తి అలాగే పద్మాసము ఓంకారం లాంటి సూర్య నమస్కార స్థితి వజ్రాసనం శవాసనం నాసిక ముద్ర కపాలపాతి జలనేతి వికాస్ సూత్ర నేతి వికాస్ మోహనశక్తి వికాస్ అర్థ కటిక చక్రాసన్ పాదహస్తాసం అర్థ చక్రాసన్ త్రికోణాసన్ పరివర్త త్రికోణసం నమస్కారసం పాదగటికాసం చిన్ముద్ర శ్వాస నిశ్వాస క్రియలతో యోగ ఆసనాల ద్వారా మనిషి ఆరోగ్యమే మహాభాగ్యంగా ఉంటాడని సనాతనంలో ఋషులు మహామునులు ధ్యానంలో ఉంటూ దైవాత్మ జ్ఞానాన్ని పొందడం జరిగిందని మనసు మనిషిని నియంత్రించినప్పుడు అది భోగం బంధం కానీ మనిషి మనసు అదుపులో ఉంచుకుంటే అది యోగాని శ్వాస మీద ధ్యాస నీకై నువ్వు చేసే అన్వేషణ మానసిక ప్రశాంతతకు నెలవు ఎంతటి క్లిష్టమైన పరిస్థితిని ఎదురైనా తట్టుకునే ఆత్మైర్యం నీ సొంతమవుతుందని ఒత్తిడి దూరం చేసి మానసిక ఆనందాన్ని శారీరకంగా దృఢంగా మార్చే దివ్య ఔషధమే యోగాని ఆరోగ్యానికి మించిన ఆనందం లేదు రోజు కాసేపు యోగ చేయండి ఆరోగ్యంగా ఉండండి అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తెలపడం జరిగింది.

**రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్‌లో**



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ నందు శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సహజ యోగ ధ్యానం వారి ఆధ్వర్యంలో గురూజీ లు వెంకటరామిరెడ్డి, ఎన్ కృష్ణ , కేసి. వెంకటరమణ విద్యార్థినీ విద్యార్థులకు సహజ యోగ ధ్యానం చేయించి, వాటి ద్వారా వచ్చే ప్రయోజనాలను ముఖ్యంగా విద్యార్థులలో జ్ఞాపకశక్తి చురుకుదనం ఆత్మవిశ్వాసం భావవ్యక్తీకరణ అభివృద్ధి ఎలా చెందుతాయో తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్ తరుణ్ ఇంద్ర శేఖర్ ప్రిన్సిపల్ టీ చంద్రశేఖర్ రెడ్డి డైరెక్టర్ సుబ్బారాయుడు ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



**పోరుమామిళ్ల సూర్యవాస్తవం :** పోరుమామిళ్ల పట్టణంలో శ్రీ చైతన్య హై స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు యోగా వల్ల జరిగే లాభాలు, మానసిక శారీరక పరమైన ఆరోగ్యం కలుగుతుందని, 2014లో మన భారత ప్రధాని నరేంద్రమోడీ 130 దేశాల ప్రతినిధులకు యోగా విశిష్టత తెలియజేసి జూన్ 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో యోగా క్లాసులు విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపిమండల అధ్యక్షుడు నాగేంద్ర,తాలూకా కో కన్వీనర్ పల్లంశెట్టి పండరి,మైనార్టీ జిల్లా నాయకురాలు షకీలా బేగం, మండల కిసాన్ సెల్ నాయకులు రవీంద్ర, కడప జిల్లా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణాచారి నారోజు, మండల జనరల్ సెక్రెటరీ జయరాం, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.



**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** పట్టణంలోని యోగి వేమన ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థిని, విద్యార్థులకు యోగ గురు వి. మునిశేఖర్ రెడ్డి యోగ ఆసనాలు నేర్పించారు. ఈ సందర్భంగా గురువు ప్రసంగిస్తూ నిత్యం యోగ చేయడం ద్వారా శారీరకంగానూ మానసికంగానూ దృఢత్వం కలిగి ఉంటారని తద్వారా జ్ఞాపకశక్తి పెరిగి ఉన్నత లక్ష్యాలకు చేరుకుంటారని మరియు ఆరోగ్య భరతావని కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు వివిధ యోగ ఆసనాల పై పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి. నాగరాజు, డీన్ ఆచార్య కే. వి. రమణయ్య, ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ కో-ఆర్డినేటర్స్ డాక్టర్ ఆర్. ప్రదీప్ కుమార్ రెడ్డి, శ్రీ ఎన్. హరినాథ్ రెడ్డి, డాక్టర్ ఎస్. కిరణ్, విభాగాధిపతులు, భోదన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**- ప్రభుత్వ వైద్యాధికారిణి పి.వికసిత**




**దువ్వూరు, సూర్య వాస్తవం :** ప్రతి ఒక్కరూ యోగ చేయడం వలన ఆరోగ్యానికి చాలా మంచిదని ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారిణి పి. వికసిత పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గురించి డాక్టర్ పి.వికసిత మాట్లాడుతూ శరీరమాధ్యం ఖలుధర్మ సాధనం, జీవితంలో ఏది సాధించాలన్నా శారీరక ఆరోగ్యం అనేది చాలా ముఖ్యం. అటువంటి ఆరోగ్యాన్ని సంపూర్ణంగా అందించేదే యోగ. కేవలం శారీరక ఆరోగ్యము మాత్రమే కాక మానసిక ప్రశాంతత, సాంఘిక అభివృద్ధి, ఆధ్యాత్మిక అభివృద్ధి కూడా యోగ ద్వారా పొందవచ్చు.ఆసనాలు, పరిశుద్ధ క్రియలు, ప్రాణాయామాలు, బంధాలు, ముద్రలు,విశ్రాంతి పద్ధతులు, ధ్యానం మొదలగు యోగ ప్రక్రియలు అన్నీ అట్టి సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడతాయి.ప్రతి వ్యక్తి తన జీవితంలో కుమారునిగా, సోదరునిగా, మిత్రునిగా, భర్తగా, ఉద్యోగిగా, తండ్రిగా, మామగారిగా మొదలగు అనేక పాత్రలు పోషించవలసి వస్తుంది.ఆయా పాత్రలన్నింటినీ కూడా నైపుణ్యంగా నిర్వర్తించగలిగే శక్తి సామర్థ్యాలు యోగ, ధ్యానం వలననే కలుగుతాయి. కనుక అట్టి సంపూర్ణ వ్యక్తిత్వం పొందటం ద్వారా వ్యక్తి తాను ఆనందంగా జీవించడమే కాక, సమాజంలో ప్రతి వ్యక్తి కూడా ఆనందంగా జీవించడానికి ఒక పౌరునిగా కూడా తన పాత్రను చక్కగా పోషించగలడు. తద్వారా వ్యక్తి శాంతియే కాక ప్రపంచ శాంతికి కూడా యోగము సహకరిస్తుంది. అందరికీ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

**జడ్పీ హైస్కూల్లో**



**పూతలపట్టు( సూర్య,వాస్తవం):** పూతలపట్టు పంచాయితీ, జడ్పీ హైస్కూల్ లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసన్న కుమారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగాకు గుర్తింపుగా ఒక రోజు దీనిని 2014 లో ఐక్యరాజ్యసమితి ఆమోదించిందిదని, ప్రపంచవ్యాప్తంగా జూన్ 21వ తేదీ జరుపుకుంటున్నారన్నారు.మానసిక క్షేమం, ప్రాచీన భారతదేశంలో ఉద్భవించిన ఈ అవగాహన అభ్యాసాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించడం చాలా మంచిదన్నారు. ఐక్యరాజ్యసమితి ద్వారా ముఖ్యమైనదిగా పరిగణింపబడిందన్నారు. అలాగేజడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విశ్వనాథరెడ్డి, పిఈటి ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులకు వివిధ ఆసనాలను నేర్పుతూ, వారి దగ్గర చేయించారు.ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, కృష్ణయ్య, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**- ఎంఈఓ గంగిరెడ్డి, ఎంపీపీ చీర్ల**

**చెన్నూరు సూర్యవాస్తవం :** యోగ మానసిక ఒత్తిడిని దూరం చేసి శరీర మానసిక ఆనందాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తుందని దీని ద్వారా అనేక రుగ్మతలు దూరం చేసి మంచి ఆయురారోగ్యాన్ని ప్రసాదిస్తుందని ఎంఈఓ గంగిరెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ లు అన్నారు, అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధుల తో కలిసి గురువారం స్థానిక విద్యా వనరుల కేంద్రం నుండి, చెన్నూరు పురవీధులలో యోగ పై ర్యాలీ నిర్వహించారు, అనంతరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, యోగా ద్వారా రోజువారి పని ఒత్తిడి, ఆందోళన, నిరాశ , మానసిక ఒత్తిడి అనేక రుగ్మతలకు దివ్య ఔషధంగా యోగ పనిచేస్తుందని పనిచేస్తుందని ఆయన తెలిపారు, అంతేకాకుండా గుండె ఆరోగ్యంగా పనిచేసేందుకు, దీర్ఘకాలిక నొప్పుల నుండి విముక్తి చేసేందుకు యోగ ఒక చక్కటి సాధనంగా పనిచేస్తుందని వైద్య అధ్యయనాలు చెబుతున్నాయని వారు తెలిపారు, విద్యార్థి దశ నుండి యోగ పై శ్రద్ధ వహిస్తే విద్యార్థులు మానసిక ఒత్తిడి తొలిగి అన్ని రంగాలలో ముందుంటారని వారు తెలియజేశారు, యోగాలో అనేక రకాల ఆసనాలు వేయడం వల్ల శరీరంలో ప్రతి భాగం శక్తివంతం అవుతుందని అందుకే డాక్టర్లు కూడా యోగా చేయమని సలహాలు ఇవ్వడం జరుగుతుందని దీని ద్వారా మెదడు చురుకుతనంగా మారి ఆరోగ్యంతో పాటు, జ్ఞాపక శక్తి కూడా మెరుగుపడుతుందని వారు తెలిపారు, అనంతరం యోగా గురువు ఆర్.ఎం.పి వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లను ఈ సందర్భంగా వారు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో నిర్మిస్తున్న ఏపి హౌసింగ్ గృహాలకు,
మా బ్రిక్స్ సరఫరా చేశాము. మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను
సరఫరా చేశాము. గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. కాంక్రీట్ బ్రిక్స్,
53 గ్రేడ్ ఓపిసి సిమెంట్‌తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
అధునాత సాంకేతిక పరిజ్ఞాంతో కూడిన మిషనరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
పటిష్టమైన (3x4x9)-(6x8x12)-(6x8x16) (4x8x12)-(4x8x16) ఇంటర్ లాకింగ్ బ్రిక్స్, పార్కింగ్ టైల్స్,
పెవర్ బ్లాక్స్, కాంపౌండ్ వాల్ ప్లేట్స్, పోల్స్ తయారు చేసి మీరు కోరిన ప్రదేశానికి సప్లై చేయబడును.
Interlocking Pavers
ట్రాన్స్‌పోర్టు, లోడింగ్ అన్ లోడింగ్ సౌకర్యం కలదు. ఇంకా నిర్మాణ పనులకు కావలసిన మెటీరియల్
సెంటరింగ్, బార్బెండింగ్, స్టీల్ వర్క్ మరియు మ్యాన్ పవర్ సప్లై సౌకర్యము కలదు.
బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES
ఇట్లు మీ....
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111



## మైదుకూరులో ఘనంగా 'యోగా'డే.

**మైదుకూరు సూర్య వాస్తవం:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మైదుకూరులోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో శుక్రవారం ఉదయం విద్యార్థులు యోగాసనాలను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. రమాదేవి, పాఠశాల యోగా శిక్షకుడు రమేష్ మాట్లాడుతూ యోగా వల్ల మానసిక ప్రశాంతత, శారీరక స్వస్థత సిద్ధిస్తుందని, ప్రపంచానికి యోగాను అందించించిన ఘనత మన దేశానికి దక్కిందని పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా రూపొందడానికి యోగా చక్కని సాధనమని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎన్.వినోనియారాణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గోశెట్టి రామమోహన్,ఎ.మణిప్రకాశ్,ఎల్. సూర్యనారాయణరెడ్డి, ఆవుల శ్రీనివాసులు, తవ్వా ఓబుల్ రెడ్డి, మీసాలమునెయ్య, ఎం. సురేంద్రనాయక్, కె. ఆనందరావు, ప్రభాకర్, గురుమోహన్, ఎ.పద్మజ, కె.సి.ఎం. స్వర్ణలత, ఎ.భారతి, జి.ఎల్. నారాయణమ్మ, పి.నీరజ, ఎ.రమాదేవి, ఎస్. సునీత, బి.మాధవీలత, ఎన్. ధనలక్ష్మి, టి. విజయలక్ష్మి, పి.చౌడేశ్వరి,ఎన్. దివ్యమణి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నోబెల్ స్కూల్లో ప్రపంచ యోగా డే నిర్వహణ



**శాంతిపురం, సూర్య వాస్తవం:** మండల పరిధిలోని నోబెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు యోగ ఆకృతిలో కూర్చుని యోగాసనాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ కరస్పాండెంట్ ఎం సురేష్ కుమార్ మాట్లాడుతూ యోగా శారీరక ఆరోగ్యానికి కాకుండా మానసిక ఆరోగ్యాన్ని కూడా పెంచుతుందని నిత్య యోగాసనాలు వేయడం ద్వారా శరీరం మన అదుపులో ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# డయేరియా నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

## -జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

**కడప సూర్య వాస్తవం:** విసి ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వైఎస్ఆర్ జిల్లాకు డయేరియా రహిత, ఆరోగ్యసహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి. అతిసార కేసుల వ్యాప్తి, నియంత్రణ (స్టాప్ డయేరియా క్యాంపెన్), తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టరేట్ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు.ఈ కార్యక్రమనికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి..జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్.హాజరయ్యారు. సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ... జిల్లాలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీతో.. నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా అతిసార కేసులు వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు మైక్రో ప్లాన్ అమలు చేయాలన్నారు. జిల్లాలో అతిసార కేసుల వ్యాప్తి అరికట్టేందుకు కమ్యూనికేషన్ స్ట్రాటజీ/మానిటరింగ్ మెకానిజం అత్యంత ముఖ్యంగా అమలు చేయాలన్నారు. ఈ విషయమై వర్క్‌షాప్ నిర్వహించాలని, డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి.. ఆశా వర్కర్ ల ద్వారా తక్కువ బరువున్న చిన్నారులకు జింక్ ప్యాకెట్లను అందించాలన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున ఐఈసి యాక్టివిటీలను చేపట్టాలన్నారు. అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల్లో పారిశుధ్య పరిరక్షణా చర్యలు



చేపట్టేందుకు పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ అధికారులు, గ్రామీణ నీటిసరఫరా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆరోగ్య శాఖ సహకారంతో స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు అంగన్ వాడీలలో ఓఆర్ఎస్ ప్యాకెట్ల/జింక్ కార్నర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. చిన్నారుల్లో గ్రోత్ మానిటరింగ్ నిర్వహిం చడంపై అంగన్‌వాడీ వర్కర్లకు శిక్షణ ఇవ్వడం మరియు తక్కువ బరువున్న పిల్లలకు పోషకాహారం అందించడం చేయాలన్నారు. ఎక్కడా అతిసార, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అనుబంధ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పకడ్బందీగా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో.. కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిపివో ప్రభాకర్ రెడ్డి, డిఆర్డీఏ, మెప్మా,ఐసిడిఎస్ పీడిలు ఆనంద్ నాయక్, సురేష్ కుమార్, శ్రీలక్ష్మీ అన్ని ప్రాధాన్యత రంగ జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డబ్ల్యు ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తున్న పరిటాల సునీత, కందికుంట, షాజహాన్

# శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిపిఐ కాలనీలో అన్నదానం

ట్రస్ట్ చైర్మన్. ఏపీ శివ, జాన్ సెక్రెటరీ. భూమిరెడ్డి రవి కళ్యాణ్ – షేక్ ఖాదర్ వలి కూతురు వివాహ శుభకార్యంలో ఆహారం నిరాశ్రయులకు పంపిణీ

**మైదుకూరు సూర్య వాస్తవం :** మైదుకూరు లోని గాంధీనగర్ బద్వేల్ రోడ్ లో ఉన్న షేక్ ఖాదర్ వలి పుత్రిక వధువు నూర్ ఏ చష్మి వరుడు అక్బర్ బాషా షేక్ వివాహ వేడుకల్లో ఆహార పదార్థాలను మైదుకూరు సిపిఐ కాలనీలో ఉన్న 70 మంది నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహకులు షేక్ మస్తాన్ వలి, మహమ్మద్ గౌస్, మాభాష, షౌకత్ అలీ, మావలి, అక్బర్ ఆలీ, మహమ్మద్ వసీమ్, షేక్షా, కుటుంబ సభ్యులకు పాల్గొనడం జరిగింది. పెళ్లికూతురు అన్న మహమ్మద్ వసీమ్ ఫోన్ ద్వారా శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ శివ, జాన్ సెక్రెటరీ భూమిరెడ్డి రవి కళ్యాణ్‌కి ఫోన్ ద్వారా



సమాచారంఅందించినందుకు శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ మైదుకూరు లో అనేక కార్యక్రమాల ద్వారా సమాజసేవలో భాగంగా ముందు వెళ్తుందని ఎక్కడైనా ఆహారం మిగిలి ఉన్న సమాచారం తెలియజేస్తే రోడ్ల పైన ఉన్న నిరాశ్రయులకు మరియు అనాధ ఆశ్రమాలకు వారి కుటుంబం పేరుతో వారికి పంపిణీ చేయడం జరుగుతుందని జీవకోటి ఆకలితో అలమటిస్తుందనివీలైనంతవరకుసహాయం చేయడం లో ముందడుగు వేయాలని అలాగే వేస్ట్ పండ్లు కూర గాయలు దాన ఉన్న సమాచారం అందిస్తే మూగజీవాలకు ఆహారం తీర్చే వాళ్ళం అవుతామని సమాచారం అందివ్వడానికి 770293 6047, 9000 521787 ఈ నెంబర్లకు వివరాలు అందించగలరని శ్రీవెంకటేశ్వరచారిటబుల్‌ట్రస్ట్‌ఆధ్వర్యంలో తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కమల్ భాష, అబ్దుల్ రహీమ్, వినయ్, వెంకటేష్, సుమంత్ ,శివ,మహమ్మద్ వసీమ్,పాల్గొన్నారు.

# శ్రీ సంపద మహిళ కోపరేటివ్ బ్యాంకును సద్వినియోగం చేసుకోండి

## ఆర్డిటి మహిళ డైరెక్టర్ విశాల ఫెర్రర్



**నార్పల సూర్య వాస్తవం :** ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ సంపద మహిళకోపరేటివ్ బ్యాంకును మహిళా లోకం సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిటి మహిళా డైరెక్టర్ విశాల ఫెర్రర్ మహిళలకు హితవు పలికారు. మండల కేంద్రమైన నార్పల లోని ఆర్డిటి కార్యాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సంపద మహిళ కోఆపరేటివ్ బ్యాంకు ను విశాల ఫ్లేరర్ శుక్రవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల అవసరాల దృశ్య గ్రామీణ ప్రాంతాలలోని పేద మహిళ లోకము ఆర్థికంగా చైతన్యం చెందడం కోసం తక్కువ వడ్డీతో ప్రజల భాగస్వామ్యంతోనే ఈ కోఆపరేటివ్ బ్యాంకు నడుస్తుందన్నారు. వీరికి తక్కువ వడ్డీతోనే రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. ఇందుకోసం తమ గ్రామాలలోని వారే మహిళలే డైరెక్టర్లు గాను నియమించి ప్రణాళిక బద్ధంగా ఆర్థిక చైతన్యం కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఇందులో సభ్యులుగా చేరి వారి వాటా దనమును చెల్లించి రుణ సదుపాయం పొందాలన్నారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలని హితవ్ పలికారు. రీజినల్ డైరెక్టర్ లక్ష్మణరావు , ఏరియాటీమ్ లీడర్ రామాంజనేయులు మాట్లాడుతూ మహిళలు దాదాపుగా 1982 సంవత్సరం నుంచి మహిళా సంఘాల్లో ఉంటూ పొదుపులు కడుతున్నారు .నార్పల మండలంలో 175 గ్రూపులు 2020 మంది మహిళలు పొదుపు చేసుకుంటూ. శ్రీ సంపద మహిళ పరస్పర సహాయక సహకార పొదుపు పరుపతి సంఘం లిమిటెడ్ పేరు మీదుగా బ్యాంక్ ఏర్పాటు ఏర్పాటు చేసుకుని ఈ బ్యాంకుకు 15 మంది బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఉన్నారన్నారు.ఈ బ్యాంకుకు అధ్యక్షులు నడిమి దొడ్డి రమాదేవి ఉపాధ్యక్షులు తుంపెర రమణమ్మ వైస్ ప్రెసిడెంట్ నాగలింగమ్మ ఆధ్వర్యంలో శ్రీ సంపద మహిళ కోపరేటివ్ బ్యాంకు ఏర్పాటు అయింది. ఈ కార్యక్రమంలో బంకుడైరెక్టర్లు కుసుమ నల్లమ్మ రాజేశ్వరి చైతన్య ఈశ్వరమ్మ కోశాధికారి డి వెంకటరత్నమ్మ సీఈవోలు గోవిందు శివ నాగమణి ,కోచ్ మహేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దోమలను చంపేద్దాం మలేరియాలను అరికడదాం



**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలం లో దోమలను చంపేద్దాం మలేరియాను అరికడదా మంటూ యాదమరి సిహెచ్ఓ లక్ష్మీనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. మలేరియా వ్యతిరేక మాస ఉత్సవాలలోభాగంగా శుక్రవారం ఆయన యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కీనాటం పల్లి గ్రామంలో ప్రజలకు మలేరియా జ్వరంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, దోమలు అనేవి పుట్టకుండానే చేస్తే మలేరియా వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని ప్రజలకు తెలిపారు. ప్రధానంగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు నివాస గృహాల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఈ దోమల వృద్ధిని అరికట్టవచ్చని అలా అరికట్టిన రోజునమలేరియాజ్వరాన్నిపూర్తిగా అంతమొందించవచ్చు నని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఎంఎల్ హెచ్ పి దిల్షాద్, సచివాలయ కార్యదర్శి దివ్య, ఆశా కార్యకర్త అంజలి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ అర్ధగిరి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు

**తవణంపల్లి సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం అరగొండ అర్ధగిరి వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు 21 వ తేదీ శుక్రవారం పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగినట్లు ఆలయ ఈవో హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భముగా శుక్రవారం ఉదయం 9 గంటలకు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ,అలంకరణ 11 గంటలకు శ్రీ ఆంజనేయ సుదర్శన హోమం జరిగింది. రాత్రి 8 గంటలకు శ్రీ స్వామి వారికి ప్రాకారోత్సవం . వచ్చిన భక్తులకు అన్నదానము , ఉచిత ప్రసాదము అందజేశారు. దేవస్థానం నందు ప్రత్యేక పూల అలంకరణ, విద్యుత్ అలంకరణతో క్రాంతులతో అంగరంగ వైభవంగా జరిగినది. రాత్రి చెక్కభజనలు ,హరికథలు వీధినాటకము జరిగింది.ఈ కార్యక్రమానికి కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సురేందర్ రెడ్డి ఆలయ సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.



# బిందు సేద్యం పై రైతులకు అవగాహన కార్యక్రమం



**రామకుప్పం సూర్య వాస్తవం:** బిందు సేద్యం వినియోగంతో తక్కువ నీరు ఎక్కువ విస్తీర్ణంతో పాటు ణాన్యమైన పంట దిగుబడి సాధించేందుకు ఆస్కారం ఉంటుందని బిందు సేద్యం సాగు పై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యం రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గౌరివిమాకులపల్లి పంచాయతీ కి చెందిన చిన్న గెరిగ పల్లి గ్రామంలో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందు సేద్యం తో తక్కువ నీటి తో ఎక్కువ సాగు చేసుకోవడం పై నాగార్జున బిందు సేద్యం పరికరాలను నాగార్జున కంపెనీ ప్రతినిధులు బిందు సేద్యం పరికరాలను పొలంలో అమర్చి వాటిని ఉపయోగించే పద్ధతులను వివరించారు. నీరు తక్కువ ఉన్న రైతులకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని అదేవిధంగా ఎక్కువ సాగు చేసి మంచి దిగుబడి సాధించేందుకు ఆస్కారం ఉందని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండలవ్యవసాయశాఖఅధికారిణి అమృత, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ఆనంద్, రైతు భరోసా కేంద్ర సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మండలం లో అంతర్జాతీయ యోగ దినోత్సవం



**బంగారుపాళ్యం సూర్యవాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలంలోని అన్ని పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులందరూ యోగాసనాలు, సూర్య నమస్కారములు వేసి, యోగాసనాలు చేయటం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేశారు . కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారులు పి. నాగేశ్వరరావు, ఎస్.రమేష్ బాబు పర్యవేక్షించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 8 మంది అరెస్ట్ : 81,260 జరిమానా



**బంగారుపాల్యం సూర్యవాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజ వర్గం బంగారుపాలెం మండల పరిధిలోని మద్యం సేవించి వాహనం నడిపినందున డ్రంక్ అండ్ డ్రైవ్ స్లిప్ తీసి వీరిని చిత్తూరు కోర్టుకు హాజరు పరచడం జరిగింది. కోర్టు వారు వీరికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున జరిమానా విధించారు. బంగారుపాలెం చుట్టు పక్కల ఓపెన్ ప్రాంతాల్లో మద్యం సేవిస్తున్న 6 మందిని కోర్టుకు బంగారుపాళ్యం పోలీసులు హాజరు పరిచారు. వీరికి ఒక్కొక్కరికి 210 చొప్పున కోర్టు వారు జరిమానా విధించారు. చిత్తూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వీరందరికీ జరిమానా విధించారు. ఇకపై మద్యం సేవించి వాహనాలు నడిపితే మొదటి తప్పుగా పదివేల రూపాయలు, రెండవ తప్పుగా జైలుకు పంపడం జరుగుతుందని బంగారుపాలెం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ యు లక్ష్మయ్య తెలిపారు.